# విద్యార్థులు లీడర్‌షిప్ అలవర్చుకోవాలి

## నూతన ఆలోచనలతోనే ఆవిష్కరణలు

## సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ చావా రాజ్ కుమార్




యాదాద్రి భువనగిరి జిల్లా అనంతారంలో గల వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ కళాశాలలో యంగ్ ఇండియా యంగ్ లీడర్ షిప్,వన్ స్టాప్ సొల్యూషన్ ఫర్ యూత్ ఎన్జీవో ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ చావా రాజ్ కుమార్ మాట్లాడుతూ..లీడ్ టుడే చేంజ్ టుమారో అనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న సంస్థ అని..యువత కొత్త ఆలోచనలతో ముందుకు వచ్చి,భావి భారతాన్ని నిర్మించాలన్నారు.మీ ఆలోచనలు సాకారం చేసే ఇది ఒక చర్చవేదిక ఇది అని పేర్కొన్నారు.మీ సృజనాత్మకతతో నూతన ఆవిష్కరణలు సృష్టించాలన్నారు.మీ ఆశయానికి మేము దిక్సూచి అవుతాం అని అన్నారు.

-శెనార్తి మీడియా, యాదాద్రి భువనగిరి జిల్లా:

### యువత రేపటి కోసం
## ముందడుగు వేయాలి

### చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్





ఈ సందర్భంగా వాత్సల్య విద్యాసంస్థల చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ..కొత్తగా ఆలోచించి మీ మేధస్సుకు పదును పెట్టి అన్ని రంగాల్లో రాణించాలన్నారు.ఈ యంగ్ ఇండియా,యంగ్ లీడర్ మోటివేషనల్ ఓరియంటేషన్ ప్రోగ్రాం రోటరీ క్లబ్ హైదరాబాద్ సెంట్రల్ మరియు ఆర్కే హాస్పిటల్ భువనగిరి డాక్టర్ రాజ్ కుమార్ గారి ప్రోత్సాహంతో వాత్సల్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమానికి విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.నేటి యువత ప్రతి ఒక్కరు లీడర్షిప్ క్వాలిటీస్ అలవర్చుకొని, రేపటి మార్పు కోసం ఈరోజు నుండి ముందడుగు వేయడానికి నేతృత్వం వహించాలని అన్నారు.వారికి మార్గదర్శకంగా తాము ఎల్లప్పుడూ ముందుంటామని, విద్యార్థులలో దాగివున్న సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి వాత్సల్య విద్యాసంస్థలు ఎల్లప్పుడూ విద్యార్థిని విద్యార్థులను ప్రోత్సహిస్తు,చేయూతను అందిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీ సుధగాని మహేశ్వర్ గౌడ్ కళాశాల ప్రిన్సిపాల్ బి.వెంకటేశ్వర రెడ్డి, కళాశాల అధ్యాపకులు మరియు యంగ్ ఇండియా సంస్థ వైస్ ప్రెసిడెంట్ అంభోజు మల్లేశం,జాయింట్ సెక్రెటరీ యేంపాల కొండల్ రెడ్డి,ట్రెజరీ వెంకట్ రాజు గౌడ్,జాయింట్ డైరెక్టర్ శ్రవణ్ కుమార్,గాజుల వెంకటేష్ గౌడ్,శ్రవణ్ రెడ్డి,సంపత్ కుమార్ గౌడ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

---



### ఇంటింటికి వెళ్లి..
## బడికి వచ్చేలా..

భీంపూర్ మండలం గుంజాల గ్రామంలో ఉపాధ్యాయుడు హన్మంతు,సీఆర్పీ రవీందర్ ఇంటింటికి వెళ్లి గైర్హాజరవుతున్న విద్యార్థులను బడికి వచ్చేలా చేస్తున్నారు. దీపావళి పండగ వేళ ఆదివాసి గ్రామాల్లో విద్యార్థులు పాఠశాలకు రాకుండా దండారీ ఉత్సవాలకు చుట్టుపక్కల గ్రామాలకు తరలివెళ్తున్నారు.ఇది గమనించిన కలెక్టర్ రాజర్షిషా విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా వారిని బడికి రప్పించేలా తల్లిదండ్రులకు నచ్చజెప్పాలని అదేశాలిచ్చారు.ఈ మేరకు శుక్రవారం ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి గైర్హాజరవుతున్న 12 మంది విద్యార్థులను బడికి వచ్చేలా చూశారు.

-శెనార్తి మీడియా, ఆదిలాబాద్:



## రాష్ట్ర బంద్ కు యాదవ సంఘం మద్దతు

### యాదవ సంఘం యూత్ అధ్యక్షులు రవిరాజ్ యాదవ్..



నేడు తలపెట్టిన బీసీల రాష్ట్ర బంద్ కు అఖిల భారత యాదవ సంఘం తరఫున సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు జిల్లా యాదవ సంఘం యూత్ అధ్యక్షులు రవిరాజ్ యాదవ్ పేర్కొన్నారు.42 శాతం బీసీలకు రిజర్వేషన్ ఎట్టి పరిస్థితుల్లో రావాలన్నారు.దీనికి ప్రతి ఒక్క బీసీ బిడ్డ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.యువతీ,యువకులకు మంచి రాజకీయ భవిష్యత్తును ఇచ్చినట్టే ఇచ్చి వెనక్కి తీసుకోవడం సరికాదన్నారు.దేశ పార్లమెంట్ వ్యవస్థను ఒప్పించి 9వ షెడ్యూల్ పెట్టి బీసీ రిజర్వేషన్ కల్పించాలన్నారు.

-శెనార్తి మీడియా, ఆదిలాబాద్:

## తెలంగాణ రాష్ట్ర బంద్ కు పూర్తి మద్దతు

### కిసాన్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ బోరంచు శ్రీకాంత్ రెడ్డి



తెలంగాణ రాష్ట్ర బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో,42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం నేడు జరగబోయే తెలంగాణ బంద్ కు కాంగ్రెస్ పార్టీ పక్షాన మద్దతు తెలుపుతున్నట్లు తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరన్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.ఇందులో ప్రజలందరూ స్వచ్ఛందంగా బంద్ పాటించాలని కోరారు.బంద్ లో భాగంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని అంబెడ్కర్ చౌరస్తాకు ఉదయం 9 గంటలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, మహిళా విభాగం, యువజన, విద్యార్థి,కార్మిక,రైతు విభాగాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు.

-శెనార్తి మీడియా, ఆదిలాబాద్:

## రాష్ట్ర బంద్ కి మాలీల సంపూర్ణ మద్దతు



రాజకీయాలకతీతంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మాలికులస్తులందరూ 18న శనివారం జరిగే బంద్ లో పాల్గొనాలని బీసీల బంద్ కి తమ సంఘం తరఫున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు అఖిల భారతీయ మాలి మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పేట్కులే ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పూలే విశ్రాంతి భవనంలో ఒక ప్రకటన విడుదల చేశారు. మహాత్మ జ్యోతిరావు పూలే దంపతుల స్ఫూర్తితో బీసీలంతా ఒక తాటిపైకి వచ్చి తమ జనాభాకు అనుకూలంగా రిజర్వేషన్లు సాధించుకోవాలని అప్పుడే పూలే అంబేద్కర్ లు కలలు కన్న సామాజిక న్యాయం బడుగు బలహీన వర్గాలకు లభిస్తుందని అన్నారు. కేవలం కంటి తుడుపు చర్యగా కాకుండా తమిళనాడు ప్రభుత్వం లాగా తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి బీసీ రిజర్వేషన్లను అలాగే పార్లమెంటులో తీర్మానం చేసి రాష్ట్రపతి ఆమోదం ద్వారా మాలి మధుర వాల్మీకి బోయ లకు ఎస్టీ హోదా కల్పన కోసం అన్ని కుల సంఘాలు రాజకీయ పార్టీలు కృషి చేయాలని అన్నారు.

-శెనార్తి మీడియా, ఆదిలాబాద్: